# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

B.K. YADAV FOUNDATION

ONE PERSON CAN MAKE DIFFERENCE

శనివారం,
సెప్టెంబరు 20, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




### ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీలో

## జల్సాలు చేస్తున్నారు

:::బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్: కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో జల్సాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు మండిపడ్డారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని మూడు రోజుల కిందట కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే దున్నపోతు మీద వాన పడ్డట్టుగా సిఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విరుచుకుపడ్డారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదన్న కేటీఆర్, కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. అక్కడా కాంగ్రెస్సే, ఇక్కడా కాంగ్రెస్సే అయినా మాట్లాడే దమ్ము, తెలంగాణ రైతుల పొట్టగొడుతుంటే ఆపే ధైర్యం లేవా? అని రేవంత్ ను నిలదీశారు. ఈ కుట్రపై ముఖ్యమంత్రి రేవంత్ తో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలని, కర్ణాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? అని ప్రశ్నించారు. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రను వెంటనే అడ్డుకోకపోతే రైతులతో కలిసి మహోద్యమాన్ని నిర్మిస్తామని

(మిగతా 2వ పేజీలో)

# బీఆర్ఎస్ కోసమే యూరియా డ్రామా

- గోదావరి, కృష్ణాలో ఏ ప్రాజెక్టు కింద ఎంత నీటిని వాడుతున్నామో తెలియట్లేదు
- ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- 'కాళేశ్వరం'పై విచారణను సీబీఐకి ఇస్తే 48 గంటల్లో తేలుస్తామన్న కిషన్‌రెడ్డి ఎక్కడ?
- సరిపడా యూరియా ఇవ్వకుండా రాష్ట్రంపై కేంద్రం కక్ష సాధిస్తోందని ఆరోపణ
- కేసీఆర్, ఎల్ అండ్ టీ వల్లే మెట్రో రైలు అంచనా వ్యయం పెరిగిందన్న సీఎం
- సుప్రీం తీర్పునకు అనుగుణంగా 'స్థానికం'పై ముందుకెళ్తామని వెల్లడి
- కండువాలు కప్పినంత మాత్రాన ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు కాదని వ్యాఖ్య



న్యూఢిల్లీ: కృష్ణా, గోదావరి నదుల్లో ఏ ప్రాజెక్టు కింద ఎంత నీటిని వినియోగిస్తున్నామన్న లెక్కలు ప్రభుత్వం వద్ద లేవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గోదావరి జలాల్లో రాష్ట్రానికి 968 టీఎంసీల నీటి కేటాయింపులున్నా అందులో ఎంత నీటిని వాడుతున్నామన్న దానిపై స్పష్టత కొరవడిందన్నారు. శుక్రవారం ఢిల్లీలో వివిధ అంశాలపై సీఎం రేవంత్ మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఇందులో భాగంగా నీటి వినియోగ లెక్కల గురించి ఆయన వివరించారు.

'గోదావరిలోని 968 టీఎంసీల నీటి కేటాయింపుల్లో ఎన్ని టీఎంసీల నీటిని రాష్ట్రం వాడుకుంటోందో ఎవరికీ తెలియదు. ఏ ప్రాజెక్టు కింద ఎంత నీటిని వాడుతున్నదీ.. ఎంత ఆయకట్టుకు నీళ్లిస్తున్నదీ తెలియకుండా గత ప్రభుత్వం అంతా గందరగోళం చేసింది. ఒక ప్రాజెక్టు ఆయకట్టును ఇంకో ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టులో కలిపి చూపించింది. దీంతో ఏ ప్రాజెక్టు కింద ఎంత ఆయకట్టు ఉందో, ఎంత నీటిని వినియోగిస్తున్నామో రాష్ట్రం వద్ద లెక్కల్లేవు. అందుకే ఆ లెక్కలు తయారు చేయాలని అధికారులను ఆదేశించాం. అది పూర్తయితేనే తెలంగాణకు మిగిలిన నీటి వాటా ఎంతో తెలుస్తుంది. ఆ మిగిలిన నీటి వాటాను వినియోగించుకునేలా తుమ్మిడిహెట్టి వంటి ప్రాజెక్టులను చేపడతాం'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణంపై మహారాష్ట్రకు వెళ్లి అక్కడి ప్రభుత్వంతో చర్చిస్తామని తెలిపారు. ఇక కృష్ణాలోనూ పరీవాహకం ఆధారంగా 904 టీఎంసీలను కోరుతున్నామని.. అందులో నికర, వరద, మిగులు జలాలన్నీ కలిపి ఉన్నాయని సీఎం వివరించారు.

**'కాళేశ్వరం'పై సీబీఐ విచారణకు జాప్యం ఎందుకు?**

కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం సీబీఐని కోరినా కేంద్రం ఎందుకు జాప్యం చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 'కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణకు ఇస్తే 48 గంటల్లో తేలుస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గతంలో ప్రకటించారు. కానీ ఇంతకాలం అవుతున్నా కనీసం ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయట్లేదు? ప్రాజెక్టు లోపాల్లో కుట్రదారులెవరో తేల్చాల్సి ఉన్నా, సమగ్ర విచారణ జరగాల్సి ఉన్నా కేంద్రం ఎందుకు జాప్యం చేస్తోంది? విచారణ జరగకుండా కేటీఆర్ ఆపుతుంటే దానికి కిషన్‌రెడ్డి సహకరిస్తున్నారు. వాళ్లిద్దరి మధ్య అంత అవినాభావ సంబంధం ఉంది'అని సీఎం ఆరోపించారు.

**హైకోర్టు చెప్పినట్లుగా ఈ నెలాఖరులోగా 'స్థానికం'కష్టసాధ్యం..**

స్థానిక సంస్థల ఎన్నికలను హైకోర్టు విధించిన ఈ నెల 30లోగా నిర్వహించడం కష్టసాధ్యమని.. దీనిపై ఎలా ముందుకెళ్లాలో న్యాయ నిపుణులతో చర్చిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. 'బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన మూడు బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికి పంపాం. బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్

(మిగతా 2వ పేజీలో








# రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలి

### జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలిరావాలి

### జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడమే టీడబ్ల్యూజెఎఫ్ ప్రధాన లక్ష్యం

### టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన చిలువేరు సురేష్

### టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు .. ఆహ్వాన కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 19 : రంగారెడ్డి జిల్లాలో ఈనెల 26న కందుకూరులో నిర్వహించే టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ రంగారెడ్డి జిల్లా 3 వ మహాసభలను విజయవంతం చేయాలని మహాసభల జిల్లా ఆహ్వాన కమిటీ కన్వీనర్ చిలువేరు సురేష్ టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు,ఆహ్వాన కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ అన్నారు. శుక్రవారం నాడు బడంగ్ పేట మున్సిపల్ లో నిర్వహించిన టిడబ్ల్యూజేఎఫ్ సమావేశంలో మహాసభల జిల్లా ఆహ్వాన కమిటీ కన్వీనర్ సురేష్, టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు,ఆహ్వాన కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ మహేశ్వరం నియోజకవర్గం యూనియన్ అధ్యక్షుడు తడక నరసింహ, కార్యదర్శి సురేందర్, టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ సభ్యులతో కలిసి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నో జర్నలిస్టు సంఘాలు పనిచేసినప్పటికీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడం విఫలం అయ్యాయని అన్ని సంఘాల కన్నా భిన్నంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం వారి సంక్షేమమే లక్ష్యంగా ప్రధాన ఎజెండాగా టిడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తుందని అన్నారు. జిల్లా మహాసభలను ఎంతో వైభవంగా నిర్వహించాలని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కొందరు ఈ మహాసభలను ఇబ్బందులు పెట్టాలని కొన్ని కుట్రలు చేస్తున్నారని ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ఇబ్బందులు పెట్టిన మహాసభలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం వారి సమస్యలను జిల్లా మహాసభల సందర్భంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చండీశ్వర్, మహేశ్వరం నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ అధ్యక్షులు తడక నర్సింహ, కార్యదర్శి సురేందర్,సభ్యులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 19 : భవన నిర్మాణ కార్మిక సంఘం, యాదాద్రి భువనగిరి జిల్లా 4 మహాసభలు చౌటుప్పల్ మున్సిపాలిటీలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. కొండూరు రోడ్ లో గల భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసి ర్యాలీ ద్వారా ఫంక్షన్ హాల్ నందు మహాసభ నిర్వహించుకోవడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్ కోటం రాజు మాట్లాడుతూ సిఐటియు సహకారంతో దశాబ్దాల పోరాటాల ఫలితంగా 1996 లో భవన నిర్మాణ కార్మిక చట్టం, ఐక్యత పోరాటాల పట్టిమవలన దేశవ్యాప్తంగా వెల్ఫేర్ బోర్డు తద్వారా సంక్షేమ పథకాలను సాధించుకోగలిగామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోడ్ ల పేరుతో తొలగించేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. లేబర్ కోడ్ రద్దుకు భవన నిర్మాణ కార్మిక సంఘం. కార్మికులను ఐక్యం చేసి నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. కార్మికులు పని సమయాలలో మరణించిన, సహజ మరణాలతో పాటు పూర్తి అంగవైకల్యం వంటి సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం కార్మికులకు నష్టం కలిగిస్తుందని అన్నారు. నిర్మాణంలో వాడే ముడి సరుకుల ధరలు భారీగా పెరగడంతో మధ్యతరగతి ప్రజలు, చిన్నస్థాయి బిల్డర్లు నిర్మాణాలు చేపట్టడమే మానేశారు, దీంతో నిర్మాణరంగా కార్మికులు పనులు కోల్పోయి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని. భవన నిర్మాణరంగం సంక్షోభంలోకి నెట్టబడుతుందని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ క్లైములను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 55 సంవత్సరాలు దాటిన కార్మికులకు తొమ్మిది వేల రూపాయల పెన్షన్లు, పనిముట్లు కొనుగోలుకు ఆర్థిక సహాయం, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, అడ్డాల నిర్మాణం, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ. సంక్షేమ పథకాలు అమలులో అవినీతిని అరికట్టాలని జిల్లా





వ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి పోరాడుతామని అన్నారు. గత పోరాటాలను సమీక్షించి, భవిష్యత్ కర్తవ్యాలను నిర్వహించేందుకు ఈ మహాసభలు ఉపయోగపడ్డాయని అన్నారు. ఈ మహాసభలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగే స్వాములు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గోశిక కరుణాకర్, సిఐటియు జిల్లా నాయకులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, కూరెళ్ళ నరసింహ, చీమకండ్ల శ్రీరాములు, గుణముని రాములు, కల్వకుంట్ల శివ, కోట సంధ్యారాణి, ఆర్ మల్లేశం, రామచంద్రం, గాదె కృష్ణ, మారయ్య, జాంగిర్, నెలికంటి నరసింహ, సైదులు, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల సంక్షేమానికి 2 పథకాలు

వెల్లడించారు. తెలంగాణ మైనారిటీల సంక్షేమం కో సం కాంగ్రెస్ ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేసిందని అన్నారు. సచివాలయంలో రెండు కొత్త పథకాలను శుక్రవారం లాంచనంగా ఆయన ప్రారంభిం చారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన, రేవంతన్నా కా సహారా %-% మిస్కీన్ల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రక్రియకు సంబంధించిన పోర్టల్‌ను ఏర్పాటు చేసిన ట్లు మంత్రి వెల్లడించారు. ఈ రెండు పథకాలను ము స్లిం మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహిత మహిళలు చిన్న వ్యా పారాలు మొదలుపెట్టి స్వయం ఉపాధి పొందేలా ఇం దిరమ్మ యోజన తోడ్పడుతుందని తెలిపారు. ఫఖీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలు ఇవ్వడం వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ రెండు పథకాలకే ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించడం మైనారిటీల పట్ల అంకితభావానికి నిదర్శనమని స్పష్టం చేశారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించి రెండు నెలలు పూర్తయిన కొద్ది రోజుల్లోనే ఇలాంటి కొత్త పథకాలు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. లబ్ధిదారులు ఈ సా యాన్ని కుటుంబాభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, వక్ఫ్ బోర్డు చై ర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, గ్రంథాలయాల చైర్మన్ డా. రియాజ్, కో-ఆపరేటివ్ యూనియన్ చైర్మ న్ మనలా మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటన్ రాజు కానుకగా ఇచ్చిన మొక్క నాటిన ప్రధాని

న్యూఢిల్లీ: బ్రిటన్ రాజు చార్లెస్%-%3 తనకు 75వ పుట్టిన రోజు సందర్భంగా కానుకగా పంపిన కదంబ మొక్కను శుక్రవారం ప్రధాని మోదీ అధికార నివాస ప్రాంగణంలో నాటారు. 'తల్లి పేరుతో ఒక చెట్టు' అన్న ప్రధాని మోదీ నినాదం ప్రేరణతోనే రాజు చార్లెస్ ఈ మొక్కను పంపారని ఢిల్లీలోని బ్రిటిష్ హై కమిషన్ కార్యాలయం తెలిపింది. ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలంటూ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేసింది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధాని మోదీ, చార్లెస్%-%3 కట్టుబడి ఉన్నారనేందుకు ఈ కానుకే ఒక ఉదాహరణ అని తెలిపింది. ఈ నెల 17వ తేదీన ప్రధాని మోదీ తన నివాస ప్రాంగణంలో మొక్కను నాటుతున్నప్పటి వీడియోను బ్రిటిష్ హై కమిషన్ కార్యాలయం శుక్రవారం ఆన్‌లైన్‌లో షేర్ చేసింది. ఇద్దరు నేతల మైత్రి, పర్యావరణ పరిరక్షణపై ఇద్దరి నిబద్ధతకు ఇది ప్రతీకని తెలిపింది. జూలైలో బ్రిటన్‌లో ప్రధాని మోదీ పర్యటన సమయంలో రాజు చార్లెస్%-%3 సొనోమా మొక్కను బహుమతిగా అందజేశారు. 'కామన్వెల్త్, యూకే%-%భారత్ ఉమ్మడి భాగస్వామ్య విజన్%-%2035కు వాతావరణ, పరిశుభ్రమైన ఇంధన రంగాలే కీలకం' అని బ్రిటిష్ హైకమిషన్ తెలిపింది.



# ఐఫోన్ కోసం బారులు..బారులు

ముంబై: యాపిల్‌కు చెందిన ఐఫోన్లకు క్రేజ్ అంతా ఇంతా కాదు. యాపిల్ తన కొత్త ఐఫోన్ 17 సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లను శుక్రవారం అధికారికంగా విక్రయించడం ప్రారంభించింది. ఈ ఫోన్ల కోసం ముంబై, న్యూఢిల్లీ, బెంగళూరు, పుణె నగరాల్లో యాపిల్ స్టోర్ల వద్ద జనం బారులు తీరారు. ఉదయం ఐఫోన్లు కొనుగోలు చేయడానికి లైన్లో నిలబడిన సమయంలో కొంతమంది మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో భద్రతా సిబ్బంది జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. దేశంలోని నాలుగు అధికారిక యాపిల్ స్టోర్ల వద్ద కూడా అర్ధరాత్రి నుంచే భారీగా జనసందోహం కనిపించింది. ఐఫోన్ కొనుగోలు కోసం ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బికెసి) స్టోర్ వెలుపల భారీ సంఖ్యలో ప్రజలు అర్ధరాత్రి నుంచే క్యూలలో నిలబడ్డారు. యాపిల్ ఈ నెల 9న జరిగిన తన వార్షిక కార్యక్రమం 'ఓన్ డ్రాపింగ్'లో ఐఫోన్ 17 సిరీస్‌ను ఆవిష్కరించింది. ఈ సిరీస్‌లో ఐఫోన్ 17, ఐఫోన్ ఎయిర్, ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17 ప్రో మాక్స్ మోడళ్లు ఉన్నాయి. ఈ కొత్త మోడళ్లను యాపిల్ అధికారిక వెబ్‌సైట్, స్టోర్లతో పాటు ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా ఆర్డర్ చేసుకోవచ్చు.

### ప్రారంభ ధర రూ.82,900

యాపిల్ కంపెనీ ఐఫోన్ 17 ప్రొ, ప్రొ మాక్స్ మోడళ్లతో పాటు రెగ్యులర్ ఐఫోన్ 17, ఆల్ న్యూ ఐఫోన్ ఎయిర్‌ను ప్రవేశపెట్టింది. వీటి ధరలు రూ.82,900 నుంచి రూ.2.3 లక్షల మధ్య ఉన్నాయి. ఐఫోన్ 17 సిరీస్ ప్రారంభ ధర రూ.82,900గా నిర్ణయించారు. దీనిలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న ఐఫోన్ ఎయిర్ ఇప్పటివరకు యాపిల్ రూపొందించిన అత్యంత సన్నని మోడల్‌గా గుర్తింపు పొందింది. దీని ప్రారంభ ధర రూ.1.20 లక్షలుగా ఉంది. ఇక కొత్త గాడ్జెట్లలో రియల్-టైమ్ ట్రాన్స్‌లేషన్ ఫీచర్‌తో ఎయిర్‌పాడ్స్ 3 ప్రొను కూడా కంపెనీ ప్రవేశపెట్టింది. ఇవి ప్రపంచంలో తొలిసారిగా హృదయ స్పందన రేటును చూపించే వైర్‌లెస్ ఇయర్‌బడ్‌లు ఉన్నాయి. అత్యుత్తమ ఇన్-ఇయర్ యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్ టెక్నాలజీని కలిగి ఉన్న వీటి ధర రూ.25,900గా ప్రకటించారు. యాపిల్ వాచ్ లైనప్‌లో మూడు మోడళ్లను ఆవిష్కరించారు. వాచ్ ఎస్ఇ 3 ప్రారంభ ధర రూ.25,900 కాగా, వాచ్ సిరీస్ 11 ధర రూ.46,900గా ఉంది. అగ్రశ్రేణి మోడల్ వాచ్ అల్ట్రా 3 ధర రూ.89,900గా ప్రకటించారు. అల్ట్రా 3లో ఆఫ్-గ్రేడ్ కమ్యూనికేషన్ కోసం ఉపగ్రహ కనెక్టివిటీ ఉంది. సిరీస్ 11లో 24 గంటల బ్యాటరీ బ్యాకప్, ఎస్ఇ3లో ఎల్లప్పుడూ ఆన్‌లో ఉండే డిస్‌ప్లే ప్రత్యేకతగా నిలిచాయి. ఈ కొత్త లాంచ్‌లతో యాపిల్ అభిమానుల్లో విశేష ఉత్సాహం నెలకొంది.



### ఘనంగా ఎస్పిఆర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో

# బతుకమ్మ వేడుకలు

దేవరకొండ సెప్టెంబర్ 19 వార్తా మిర్రర్ : తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ బతుకమ్మ పండుగ అని ఎస్పిఆర్ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ లింగం అన్నారు. దేవరకొండ పట్టణంలో తాటి కోల్ రోడ్ లో గల ఎస్ పి ఆర్ రెసిడెన్షియల్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను ఒకచోట పేర్చి పాఠశాలలో విద్యార్థులు, మహిళ ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మ ఆటలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతో పాఠశాలలో బతుకమ్మ వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. మానసిక ఉల్లాసంతో పాటు బతుకమ్మ విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో బతుకమ్మ ఆటలు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సమాజం పట్ల అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## నేటి బాలలే రేపటి పౌరులు

## నవ సమాజ స్థాపనకు చేయూత ఇవ్వాలి

### చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 19 : చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ట్రెజరీ లయన్స్ చిలువేరు మంగయ్య దాతృత్వంతో విద్యార్థులకు టైలు బెల్టులు చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. తనంతరం సిఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచి సౌకర్యాలు కల్పించాలని అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులని నవ సమాజ స్థాపనకు చేయూత నియాలని అన్నారు.దాత సిలివేరు మంగయ్య ని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు తిరందాజ్ జగన్, ఎంఈఓ గురువారావు,

మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి నరసింహారెడ్డి, మహమ్మద్ పాషా, వెంకటేశం, వేముల నరసింహ, బోలోజు రాజు చారి,చింతల ప్రభాకర్ రెడ్డి,సిలివేరు శివ,తదితరులు పాల్గొన్నారు..



## భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని

# అత్యున్నత స్థాయికి తీసుకువెళ్తాడు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 19 : భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ, సేవా పక్వాడ్, మహిళా మోర్చా ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం పురస్కరించుకొని ఆత్మ నిర్భర భారత్ వికసిత్ భారత్, కార్యక్రమాలు చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్తున్న సందర్భంగా ప్రధాని అభినందనలు తెలుపుతూ చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు కార్యకర్తలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులతోటి ఆత్మనిర్బార్ భారత్ వికసిత్ భారత్ చిత్రాలను ప్రధానోపాధ్యాయులు చొరవతో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య, సేవా పక్వాడ్ కన్వీనర్ ఆలె చిరంజీవి,లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణ గోని దీపిక,పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుగు విజయలక్ష్మి, మున్సిపల్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్,బత్తుల జంగయ్య గౌడ్,బత్తుల జనార్ధన్ గౌడ్,చికూరి ప్రభాకర్, కడారి ఐలయ్య, బీజేవైఎం నాయకులు దిండు భాస్కర్,నాయకులు ఎల్లంకి పాండు,వరగంటి భాను ప్రకాష్, ప్రధాన కార్యదర్శి తోకల సాయికుమార్, మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండెబోయిన వేణు, ఉడుగు శ్రీశైలం, పట్టణ కార్యదర్శి పర్నే గాయత్రి రెడ్డి, జె.కృష్ణవేణి,బి.మమత బి విజయలక్ష్మి, అశ్విని దుర్గయ్య, ముత్యాలు, విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు..

# తమ సమస్యల పరిష్కారానికి ప్రజాభవన్‌కు వెళుతుంటే అరెస్టు చేయడం అన్యాయం






మిర్యాలగూడ సెప్టెంబర్ 19:- (వార్త మిర్రర్) హైదరాబాదు ప్రజాభవన్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో అంగన్వాడి సమస్యలు పరిష్కారం చేయాలని శుక్రవారం రిప్రజెంటేషన్ ఇవ్వడానికి వెళుతున్న టీచర్లను హౌస్ అరెస్టు చేస్తున్నారు, హౌస్ అరెస్టు చేశారు. ఈదులగూడ అంగన్వాడీ టీచర్ బొందు పార్వతిని అదుపులోకి తీసుకుని ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఉంచారు. మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామ అంగన్వాడీ టీచర్ ఇంద్రపల్లి సైదమ్మ, తడకమళ్లలో అహ్మదిబేగం, సోమేశ్వరి, సీతారాంపురం, బంగారుగడ్డలో సోమేశ్వరి, యాదాబాయిలను ఇంటి వద్ద రూరల్ పోలీసులు ఉంచారు. ప్రజా పాలన ప్రభుత్వం ఇలా చేయడం కరెక్ట్ కాదు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొందు పార్వతి, జిల్లా కమిటీ సభ్యులు ఇంద్రపల్లి సైదమ్మ అన్నారు. ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ అంగన్వాడీ కేంద్రాల్లోనే ప్రారంభించాలనుకున్న ప్రభుత్వం విద్యా శాఖ పాఠశాలలో నిర్వహించడాన్ని ఖండిస్తున్నామన్నారు. అంగన్వాడీలకే ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ ఉండాలని కోరారు. అనేక సమస్యలున్నాయని వాటి పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన చేసేందుకు వెళ్ళుతుంటే అడ్డుకోవడం ప్రజాపాలన కాదని వారన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సన్న బియ్యం బువ్వ ఎక్కడ?

**-నాదర్గుల్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సబితా ఇంద్రారెడ్డి**

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 19 :మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండటం గమనించిన ఎమ్మెల్యే , సంబంధిత మున్సిపల్ అధికారులు, డీఈ తదితరులను అక్కడికే పిలిపించి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరువాత విద్యార్థులతో సబితా ఇంద్రారెడ్డి మాటామంతీ జరిపి, పాఠశాలలో అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సన్న బియ్యం ఇవ్వాలి కానీ, దొడ్డు బియ్యాన్ని వాడుతూ విద్యార్థులను మోసం చేస్తున్నారని విమర్శించారు. సన్న బియ్యం అందిస్తున్నామని అబద్ధాలతో బ్రతికిస్తున్న రేవంత్ సర్కార్ విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు క్షీణిస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం సరఫరా చేసే వారికి బిల్లులు ఇవ్వకపోవడంతో, వారు స్వంతంగా ఖర్చు పెట్టి పిల్లలకు భోజనం పెడుతున్న పరిస్థితి ఉందని అక్కడి సిబ్బంది ఎమ్మెల్యే కి వివరించారు. దీనిపై సబితా ఇంద్రారెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యా వ్యవస్థపై దృష్టి సారించాలని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, నాదర్గుల్ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెక్కలు విప్పుతున్న రేషన్ బియ్యం దందా..

**కల్వకుర్తిలో జోరుగా అక్రమ బియ్యం దందా..!**

**అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు!**

కల్వకుర్తి సెప్టెంబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి: నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నదనేది బహిరంగ రహస్యంగా మారింది. అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల నుండి బియ్యం నిల్వ పెట్టుకొని ఆటోలు, మినీ వ్యాన్‌లు, బొలేరో వాహనాల్లో నింపి,మండలానికి వివిధ షాప్ లోకి తరలిస్తూ అక్రమార్జన చేస్తున్నారు.రేషన్ బియ్యం అక్రమ దందా పై పోలీసు, రెవెన్యూ,పౌరసరఫరా అధికారులకు తెలిసినా చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేద,మధ్య తరగతి వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత కార్డులు జారీ చేసి వారికి ఆసరాగా ఉండేందుకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నది. పేదల ఆకలి తీర్చాలనే ఆశయంతో పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. సివిల్ సైప్లె శాఖలో ఎన్ని చర్యలు తీసుకుంటున్నా రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోలేకపోతున్నదని పలువురు భావిస్తున్నారు.ఏది ఏమైనప్పటికీ రేషన్ బియ్యం అక్రమ దందాను ఆ మండలంలో సంబంధిత



అధికారులు కట్టడి చేయడంలో విఫలమవుతున్నారనే ఆరోపణల్లో నిజం లేకపోలేదు. అధికారులకు ప్రత్యేక దృష్టి సారించి రేషన్ బియ్యం దందాను మండలంలో కింగ్ లా రాజ్యమేలుతున్న తతంగం పట్ల ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు భావిస్తున్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి..

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..**

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవంను పురస్కరించుకుని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ వెంకటయ్య పాల్గొన్నారు.కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఐడి కార్డులను పంపిణీ చేసిన అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారోత్సవంలో ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించి షీల్డ్ లను బహుకరించిన కార్పొరేటర్. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల నిస్వార్థ సేవలను ప్రశంసిస్తూ, సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకపాత్ర అని తెలియజేసారు. తెలంగాణ నినాదాన్ని ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్ళింది టీచర్లని గుర్తు చేశారు. తెలంగాణ సమాన జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేసి గురువులు సమాజ నిర్మాణానికి శిల్పులని అన్నారు. మీ ప్రేరణాత్మక సేవ దృక్పథం ప్రజల పట్ల చూపుతున్న కృతనిశ్చయం, గురువుల త్యాగమయమైన ఆత్మను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురుపూజోత్సవం రోజున ప్రతి గురువుకి కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలిపారు. పూర్వ విద్యార్థి అయినా కార్పొరేటర్ ఉపాధ్యాయుల పట్ల తన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదివిన చదువుకుని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఈ పాఠశాల పూర్వ




విద్యార్థులు మాజీ కౌన్సిలర్లు సోమదాస్,వీరేశంగౌడ్, కే.రాంచందర్, శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, పీ.ఆర్.టీ.యూ టీ.ఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బలవంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తాజ్ బాబు బసవలింగం, వసుంధర, శైలజ, పి.ఆర్.టి.యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతు, రవీందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాల్రెడ్డి, కర్ణ, పీ.ఈ.టీ టీచర్ కేశవరెడ్డి, వీరేశం, ఎంపీపీఎస్ గోపినగర్ హెచ్ఎం శివరాజ్, ఎంపీపీఎస్ సురభి కాలనీ హెచ్ఎం పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ కవిత, రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి, మహేష్ చారీ, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ న్యాయవాదులుగా నియమితులైన పైళ్ల లింగారెడ్డి, బొల్లెపల్లి కుమార్ కు జిల్లా బార్ అసోసియేషన్ సన్మానం

**ప్రభుత్వానికి ప్రజలకు న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం.!**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో ప్రభుత్వ న్యాయవాదులుగా నియమితులైన ఫైళ్ళ లింగారెడ్డిగారికి, ప్రభుత్వ ప్రత్యేక న్యాయమాదిగా నియమితులైన బొల్లెపల్లి కుమార్ గార్లకు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలోని సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా లింగారెడ్డి, కుమార్ గార్లు మాట్లాడుతూ మమ్ములను ప్రభుత్వ న్యాయవాదులుగా నియమాకానికి సహకరించిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి, ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి, స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి మరియు జిల్లా పరిధిలోని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ గార్లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. ఇంకా ఈ




కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి.వి గౌడ్, అడిషనల్ పిపి వంచ దామోదర్ రెడ్డి, న్యాయవాదులు ఎం. రాజిరెడ్డి, నక్కల మల్లేశం, నరసింహ యాదవ్, బబ్బురి హరినాథ్, కేశవరెడ్డి, విద్యాసాగర్, జంగారెడ్డి, రాంమ్ రెడ్డి, జిట్ట భాస్కర్ రెడ్డి ఉపాధ్యక్షురాలు రేణుక, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సిహెచ్. ఐలయ్య, బొమ్మ వెంకటేష్, కుక్కదువ్వ కృష్ణ, బొడ్డు కిషన్ తదితరులు పాల్గొన్నారు



## మియాపూర్ లో బిజెపి ఆధ్వర్యంలో మహా రక్తదానశిబిరం..

పాల్గొన్న రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు..శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :రక్తదానం మహాదానం రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని సేవా పక్షంలో భాగంగా దేశ ప్రజల కోసం దేశం కోసం ధర్మం కోసం దేశ అభివృద్ధి కోసం నిత్యం తపించే మహోన్నత వ్యక్తి, కారణజన్ముడు, భరతమాత ముద్దు బిడ్డ, మరో హనుమంతుడు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర పార్టీ సూచన మేరకు గురువారం రోజున శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటే స్టెడ్ ఎమ్మెల్యే ఎం రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మియాపూర్ 108 డివిజన్ ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ వద్ద మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది దానిలో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు విచ్చేసినారు . మియాపూర్ డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ని శాలువాతో సత్కరించడం జరిగింది. మియాపూర్ డివిజన్ ఎస్సీ మోర్చా నుండి రక్తదానం చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు కొండపల్లి సమ్మయ్య,పత్తి వెంకటేష్ పత్తి సైదులు, కొండపల్లి సాయి,భావూరి సురేష్ కుమార్ ,బావురి చోటారా, కల్లెం భాస్కర్, కడమంచి రాములు, బి పప్పియ రామ్ , గరుడ సురేష్ కుమార్, గరుడ హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.



## హత్కర్గా మేళ, మై హ్యాండ్లూమ్ మై ప్రైడ్ మేళ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు.....

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామం లో డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ , మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు వీవెర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో హత్కర్గా మేళ ( స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్పో) మై హ్యాండ్లూమ్ మై ప్రైడ్ మేళ ను శనివారం అగ్రికల్చర్ మార్కెటింగ్, కోఆపరేషన్, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. దాదాపుగా పంతొమ్మిది రాష్ట్రాలకి చెందిన చేనేత హస్తకళా ఉత్పత్తులు ప్రదర్శించారు. మంత్రివర్యులు కలియ తిరిగి చేనేత కళాకారులతో మాట్లాడారు.ప్రభుత్వం ఎల్లపుడు చేనేత కళాకారులకి అండగా ఉంటుంది అని తెలిపారు. వారితోపాటు వీవెర్స్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ ఉన్నారు .



## న్యాయవాదులపై జరుగుతున్న దాడులకు నిరసనగా కోర్టు ముందు ధర్నా

మిర్యాలగూడ సెప్టెంబర్ 19:-( వార్త మిర్రర్) రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న దాడులకు నీరసనగా ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపు మెరకు మిర్యాలగూడ బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తు శుక్రవారం కోర్టు సముదాయంలోని ఐదో అదనపు జిల్లా జడ్జి కోర్టు, సబ్ కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు, అదనపు జూనియర్ సివిల్ కోర్టుల విదులను బహిష్కరించారు బార్ అసోసియేషన్‌సెక్రటరీ భూపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో న్యాయవాదులు ఎల్లయ్య కొంక వెంకన్న, ఎండి.ఇబ్రహీం, దాసరాజు. శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, పరమేష్, కస్తూరి నాగేందర్, కొండల్, ప్రభాకర్, భవాని పాల్గొన్నారు





## సగర బతుకమ్మ పోస్టర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ ధనుసరి అనసూయ ( సీతక్క)

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 24 వ తేదీన హైదరాబాద్ ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ లో నిర్వహించనున్న సగర మహిళా బతుకమ్మ ఉత్సవాల పోస్టర్ ను రాష్ట్ర మంత్రులు ధనుసరి అనసూయ (సీతక్క) శ్రీమతి కొండా సురేఖ, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆవిష్కరించారు. తెలంగాణ సగర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలలో సగర మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తంగడపల్లి పల్లవి సగర, కోశాధికారి సూర జయమ్మ సగర, మణికొండ సగర మహిళా సంఘం అధ్యక్షురాలు సునీత సగర, సభ్యులు రోజా సగర, నిర్మల సగర తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ కమిషనరేట్ పరిధిలో 65 మంది పోలీస్ సిబ్బందికి ఉత్తమ సేవా పతకాలు

### సేవా పతకాలు అందజేసిన రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపిఎస్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధివిధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి రాచకొండ పోలీస్ కమీషనరేట్ నేరెడ్మెట్ లో ఈరోజు రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్. చేతులమీదుగా పోలీస్ సేవా పతకాలను అందుకున్నారు. ఈ సందర్భంగా సేవా పతకాలను అందుకున్న వారిని సిపి అభినందించారు. అనంతరం వారితో మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అసామాన్యమైన ప్రతిభను కనబరిచిన పోలీస్ సిబ్బందికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేవా పతకాల ద్వారా గుర్తిస్తారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సరం 2025 మరియు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ (జూన్ 2, 2025) సందర్భంగా పథకాలు వచ్చిన వారికి ఉత్తమ సేవ మరియు సేవ పథకాలు అందజేయడం జరిగింది. అందులో భాగంగా రాచకొండ కమీషనరేట్ పరిధిలో 65 మంది పోలీసు సిబ్బందికి పతకాలు అందచేశామన్నారు. వీరిలో కానిస్టేబుల్ నుంచి అడిషనల్ డీసీపీ ర్యాంక్ వరకూ ఉన్నారన్నారు.పోలీసు శాఖలో విధులు నిర్వహించడం, అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎటువంటి రిమార్కులు లేకుండా పతకాలు స్వీకరించడం ఆనందదాయకమని, ఇదే స్ఫూర్తితో విధుల పట్ల అంకితభావం, మంచి ప్రతిభ కనబరిచి, ప్రజలకు పోలీసు వారి సేవలను అందించాలని, అదేవిధంగా పోలీసు శాఖకు మంచి పేరు ప్రతిష్టలు వచ్చేలా విధులు నిర్వహించాలని సీపీ గారు తెలిపారు. రానున్న రోజుల్లో ఇంకా బాగా పనిచేసి ప్రజలకు మెరుగైనా సేవలు అందించి ప్రభుత్వము నుంచి మరిన్ని పతకాలు సాధించాలన్నారు. అలాగే ఇతర సిబ్బంది కూడా పతకాలను అందుకున్న వారిని స్ఫూర్తిగా తీసుకొని తాము కూడా పతకాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు.అనంతరం భువనగిరి ఏసిపిగా పని చేస్తున్న రాహుల్ రెడ్డి ఐపిఎస్ కి అడిషనల్ ఎస్పీ ప్రమోషన్ రావడంతో సిపి అతన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో డిసిపి మల్కాజిగిరి పద్మజ ఐపిఎస్, ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఐపిఎస్, మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిరా, ఎస్వోటి డీసీపీ రమణ రెడ్డి, ఎస్బి డీసీపీ జి నరసింహ రెడ్డి, ట్రాఫిక్ ట్రాఫిక్ డీసీపీ %-% 1 మనోహర్, ట్రాఫిక్ డీసీపీ - 2 శ్రీనివాసులు, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యాంసుందర్, అడిషనల్ డీసీపీలు ఇతర అధికారులు పాల్గొన్నారు

# పుట్టపాక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల స్వయం సహాయ అవగాహన సదస్సు



సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 19( వార్త మిర్రర్ ) అవగాహన సదస్సుబృందం మహిళల పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా సందేశం తో అవగాహన సదస్సు యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పుట్టపాక గ్రామంలోగ్రామీణ ప్రాంతాల స్వయం సహాయక బృందాల ( ఎస్ హెచ్ జి ఎస్ ) మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో ఏ ఎల్ ఈ ఏ పి (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెనియర్ అఫ్ ఇండియా) ప్రపంచ బ్యాంక్ నిధులతో భారత ప్రభుత్వ నిర్వహిస్తున్న ఆర్ ఏ ఎం పి (రైసింగ్ అండ్ యాక్సలెరేటింగ్ ఎంఎస్ఎంఇ పెర్ఫార్మెన్స్) లో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ( ఎస్ ఈ,ఆర్ పి ) లతో సంయుక్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఒక రోజు అవగాహన సదస్సు ( నిర్వహించడం జరుగుతోంది. ఔత్సాహిక మహిళలకు అవగాహన సదస్సు తదనంతరం పదిహేను రోజుల పరిశ్రమ నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్ మెళుకువలు మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిర్వహించారు. ఆచరణీయ పరిశ్రమలకు ఉద్యమి రిజిస్ట్రేషన్ మరియు బ్యాంకుల ద్వారా ఋణ సహాయం కూడా ఇప్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పద్మజ ప్రభాకర్, అలీఫ్ సెక్రటరీ. శ్రీదేవి ల్యాండ్ కమిటీ మెంబర్, శ్రీ మాధవి డైరెక్టర్, సిల్క్ డెవలప్మెంట్ శ్రీ భరత్ రెడ్డి ఫీల్డ్ మేనేజర్ అలీఫ్ హైదరాబాద్, పద్మశ్రీ అవార్డు గజం గోవర్ధన్, పుట్టపాక పద్మశాలి సంఘం అధ్యక్షులు గజం సత్యనారాయణ, పుట్టపాక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజం సత్యం పుట్టపాక మహిళా సంఘాలు మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం చందుపట్ల గ్రామ రైతుసదస్సులో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

### రుణభారం వంటి రైతు ఎదుర్కొంటున్న ఆర్థిక సామాజిక సమస్యలను పరిష్కరించాలి: డాక్టర్ ర్యాకల శ్రీనివాస్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రంలో రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శనలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ రైతు సదస్సులో మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, ఇతర నిపుణులు వివిధ పంటల సాగు పద్ధతులు ఆధునిక సాంకేతికత గురించి రైతులకు వివరించాలని తెలిపారు. పంటల ధరలు సాగు ఖర్చులు, రుణభారం వంటి రైతు ఎదుర్కొంటున్న ఆర్థిక సామాజిక సమస్యలపై చర్చించి వాటి పరిష్కారాలు చూపాలని తెలిపారు. రైతులకు అందుబాటులో ఉన్న వివిధ ప్రభుత్వ పథకాలు ఆర్థిక సహాయం ఇతర వనరులను రైతులకు అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, భువనగిరి మండల రైతు సంఘం నాయకులు, పాల్గొన్నారు

# స్కూల్‌కి ఆకర్షణీయంగా మెరుగులు దిద్దిన వయాప్లస్ విన్స్ హైవేస్ రాకీ

### ధన్యవాదాలు తెలిపిన హెడ్ మాస్టర్ మోహన్ రావు, ఉపాధ్యాయ బృందం..





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మాదాపూర్ నందు వయా ప్లస్ విన్స్ హైవేస్ రాకీ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణం పరిశుభ్రత, మొక్కలు నాటుట, గ్రీనరీ షెడ్ ఏర్పాటు , వాల్ పెయింటింగ్, కూర్చొనే బెంచీలు తో ఆకర్షణీయంగా పాఠశాల ఆవరణం ను చేయించడం జరిగింది. సహకారభావంతో దాతృత్వ గుణాన్ని కలిగి ప్రభుత్వ పాఠశాల లో చదివే పిల్లల వాతావరణం పరిశుభ్రం గా పచ్చని చెట్లు తో వికసించాలని తలంపు తో చేపట్టిన బృహత్తర కార్యక్రమం కు కృతజ్ఞతలు తో కూడిన అభినందనలు ప్రధానోపాధ్యాయులు మోహన రావు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సుధారాణి, లీలా దేవి, బాలా మణి, రాజగోపాల్ రెడ్డి, ప్రసాద్, ప్రేమ్ కుమార్, సారిక,నవ్య తదితరులు పాల్గొన్నారు .

# దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం :గుండు ముత్తయ్య గౌడ్

### ఉత్సవాల నూతన కమిటీ ఎన్నిక



వార్త మిర్రర్, మల్కాజిగిరి: దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని టి యు డబ్ల్యు జె రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం భువనగిరి మండలం వడాయి గూడెం గ్రామ బొడ్రాయి సెంటర్ దుర్గామాత ఉత్సవ నూతన కమిటి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా గ్రామంలో బొడ్రాయి సెంటర్ వద్ద అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ప్రతి ఏడాది కన్నా భిన్నంగా ఈ ఏడాది అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధి తో పాటు గ్రామంలో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు అనంతరం దుర్గామాత ఉత్సవ నూతన కమిటీని గ్రామస్తుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఆర్గనైజింగ్ చైర్మన్ గా గుండు ముత్తయ్య గౌడ్,గౌరవ అధ్యక్షులుగా బబ్బూరి సురేష్ గౌడ్,ముద్దసాని ఉపేందర్,నోముల నర్సింహ యాదవ్ ముఖ్య సలహాదారులు గుండు మనీష్ గౌడ్ గౌరవ సలహాదారులు కళ్లెం కృష్ణ గౌడ్,శెట్టి గోపాల్ యాదవ్, కోట ఆంజనేయులు చందాదారుల కమిటి చైర్మన్ %ఌ% వైస్ చైర్మన్ లుగా రాసాల నర్సింహ యాదవ్, జక్కుల చంద్రయ్య యాదవ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గాబబ్బూరి సుమన్ గౌడ్ (డుమ్ము),ప్రధాన కార్యదర్శి గానీల ఆంజనేయులు గౌడ్ కోశాధికారి గుండు రవి గౌడ్ ఉపాధ్యాక్షులు గా కోట చంద్రశేఖర్ (సీఎం),కళ్లెం సాగర్ గౌడ్,కోల సందీప్ (బన్నీ),చుక్కల రామారావు యాదవ్,కోట లక్ష్మయ్య సహాయ కార్యదర్శులుబబ్బూరి సుమన్ గౌడ్ (పెద్ద),పబ్బాల చిన్న వంశరాజ్,కంచనపల్లి రమేష్ గౌడ్,కోట నరేష్,కోట చిన్న స్వామిప్రచార కార్యదర్శి స్వర్గం శివ,బబ్బూరి దినేష్ గౌడ్, పబ్బాల సంజీవ వంశరాజ్ ఆర్గనైజింగ్ కమిటి సభ్యులు గా కోట ఉప్పస్వామి,నోముల భాను యాదవ్,బబ్బూరి మురళి గౌడ్ కమిటి సభ్యుల నిధి సేకరణ (డబ్బుల సేకరణ) కమిటి చైర్మన్ గా మాటూరి శంకర్ గౌడ్ ని ఎన్నుకున్నట్లు తెలిపారు.



# మోడీ పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం

### మోదీ మన దేశానికి రక్ష.. రక్తం మన ప్రాణానికి రక్ష: ముచర్ల జనార్ధన్‌రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ సెప్టెంబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- సేవాపక్షంలో భాగంగా ఊర్కొండ మండల అధ్యక్షులు కే.రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మోదీ జన్మదినాని పురస్క రించుకొని శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరై స్వయంగా రక్త దానం చేశాడు.ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని రక్తదాన శిబిరానికి వచ్చి 76 మంది రక్త దానం చేసిన కార్యకర్తలకు,నాయకులకు, అభిమానుల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రక్త దానం చేయడం వలన ఎదుటి వారి ప్రాణాన్ని నిలబెట్టిన వాళ్లు అవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాంభూపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బండేల రామచంద్రారెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి,బిజెపి మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిలు పరశురాం, బ్రహ్మాచారి,ఉపాధ్యక్షులు రేపని శ్రీను, శివ,కొమ్ము శ్రీను, కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకటరెడ్డి,శేఖర్ రెడ్డి, ధర్మేందర్ రెడ్డి,నీలకంఠేశ్వర్ రెడ్డి,బూత్ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్,సందీప్ కుమార్ మల్లేష్, గోపి,హరీష్,అంజి,నవీన్, ముత్యాలు కిట్టు సిద్దు, ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.




### పోపాసులదిబ్బ అంగన్వాడీ కేంద్రంలో చిరు ధాన్యాల, వంటకాల ప్రదర్శన

మిర్యాలగూడ సెప్టెంబర్ 19:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో సెప్టెంబర్ -17 నుండి అక్టోబర్-16 వరకు పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సీడీపీఓ రేఖల మమత ఆధ్వర్యంలో గాంధీనగర్ సెక్టార్ పాపోసులదిబ్బ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం షెడ్యూల్ లో భాగంగా కేంద్రం పరిధిలోని లబ్ధిదారుల తండ్రులు, సంరక్షకులతో అనుబంధ ఆహార తయారీపై, వంటకాల పోటీలు నిర్వహించారు. అదేవిధంగా వివిధ రకాల పోహకాహార పదార్థాలు, చిరుదాన్యాలను ప్రదర్శించి లబ్ధిదారులకు పోషకాహార ప్రాముఖ్యతను గురించి వివరించారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం లబ్ధిదారులు, తల్లిదండ్రులు, సంరక్షకులతో పోషకాహార ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ నజీమా బేగం మొహ్మద్, అంగన్వాడీ టీచర్స్ అరుణ, ధనలక్ష్మిహెల్పర్ లక్ష్మీ కాంతం లబ్ధిదారులు పాల్గొన్నారు.



### రోడ్డు పక్కనే అతి పెద్ద గుంతలు అదుపు తప్పితే ప్రమాదమే

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 19

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కట్కాపూర్ నుండి జగిత్యాల వెళ్లే రోడ్డు మార్గంలో విరాపూర్ గ్రామ పరిధిలో రోడ్లు కు గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గతంలో ఉన్న దానికంటే అతిపెద్దగా గుంతలు రోడ్డుకు పక్కనే ఏర్పడడంతో వాహన చోదకులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. గతంలో ఇదే ప్రదేశంలో ఓ వాహన ప్రమాదం జరిగి మృతి చెందిన సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి దారునాలు మళ్లీ పునరావృతం కాకూడదంటే రోడ్డు, రవాణా అధికారులు, సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని వాహన చోదకు లకు ప్రమాదంగా మారిన ఈ గుంతలను తక్షణమే పూడ్చ వలసిందిగా ప్రజలు కోరుతున్నారు. ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి ఈ సమస్యలు తీర్చాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

### అత్యుత్సాహం ప్రదర్శించిన విద్యుత్ అధికారులు %-% వినియోగదారుల ఆగ్రహం

**పాత బకాయిలు లేని వారి కనెక్షన్లు కట్**

**బిల్లులు ఆలస్యంగా రావడం వల్ల అధిక చార్జీలు**

**రెగ్యులర్ చెల్లింపుదారులకే ఇబ్బంది**




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 19 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో విద్యుత్ బకాయిల వసూలు కోసం పై అధికారుల ఆదేశాల మేరకు గురువారం విద్యుత్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. గత కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించని వారి నుండి బకాయిలను వసూలు చేయాలని, చెల్లించనట్లయితే కనెక్షన్లు తొలగించాలని ఆదేశించారు. కానీ సెప్టెంబర్ నెల బిల్లులకు 23-09-2025 వరకు గడువు ఉండగా, కొందరి ఇళ్లలో కనెక్షన్లు కట్ చేయడం స్థానికుల ఆగ్రహానికి దారితీసింది. “పాత బకాయిలు లేవని చెప్పినా వినకపోవడం, నెలసరి బిల్లులు ఆలస్యంగా రావడం వల్ల అధిక బిల్లులు రావడం, రెగ్యులర్ చెల్లింపుదారులకే ఇబ్బంది కలగడం జరుగుతోంది” అని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేశారు. బిల్లుల వసూళ్లలో చూపిన ఉత్సాహం, బిల్లులు సకాలంలో జారీ చేయడంలోనూ చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# బతుకమ్మ మన తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతిబింబం

### ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 19 : ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో నేడు బొటానీ విభాగం ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం మరియు నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ ఎస్ ఎస్ సహకారంతో (ముందస్తు) బతుకమ్మ పూల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బతుకమ్మ పూల పండుగ మన సంప్రదాయాన్ని, స్త్రీ శక్తిని, ప్రకృతి పట్ల మన భక్తిని ప్రతిబింబిస్తుంది. బతుకమ్మ %–% పూలతో పల్లకీ, స్త్రీలతో సంస్కృతి, ప్రకృతితో సమైక్యత అని ప్రత్యేకంగా పేర్కొన్నారు. బొటానీ విభాగాధిపతి డా. తిరుకొవెల శ్రీనివాస్ విద్యార్థులకు పూల వైవిధ్యం, ఔషధ గుణాలు, పర్యావరణ ప్రాముఖ్యతను వివరించారు. అధ్యాపకులు రాధాకృష్ణ, డా. పడాల తిరుపతి, మహిళా సాధికారత కేంద్రం డైరెక్టర్ డాక్టర్ అర్చన, కళాజ్యోతి, డా.బుంగా తిరుపతి, స్వరూపరాణి, తా జుద్దీన్ పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సందేశాలు అందించారు. విద్యార్థులు గునుగ, తంగేడు, బంతి, గుమ్మడి పువ్వు, కృష్ణకమలం, గజ్జిపువ్వు, చామంతి వంటి పూలతో అద్భుతమైన బతుకమ్మలను అలంకరించారు. సంప్రదాయ గీతాలు, ఆటలు, నృత్యాలతో కళాశాల ప్రాంగణం పూల పరిమళాలతో కళకళలాడింది.డిగ్రీ, పీజీ విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కూడా సమన్వయంగా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ – ఇలాంటి



సాంప్రదాయ పండుగలు విద్యార్థుల్లో సాంస్కృతిక చైతన్యం, పర్యావరణ అవగాహన, సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు అందరూ కలసి బతుకమ్మ చుట్టూ ఆడి, తెలంగాణ సంస్కృతిని ఘనంగా ప్రతిబింబించారు. "బతుకమ్మ మన బతుకు పండుగ, మన తెలంగాణ గౌరవం"అని అన్నారు.

# సుల్తాన్‌పూర్ గ్రామానికి బస్సు సేవలు ప్రారంభం

### అందెల కి కృతజ్ఞతలు తెలిపిన సుల్తాన్‌పూర్ గ్రామస్తులు

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 19 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్‌పూర్ గ్రామానికి ఆరు సంవత్సరాల తర్వాత బస్సు సేవలు ప్రారంభం కావడంతో గ్రామస్తుల ఆహ్వానం మేరకు శు క్రవారం ఉదయం రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు సుల్తాన్ పూర్ గ్రామానికి చేరుకొని నూతనంగా ప్రారంభమైన బస్సు కు డ్రైవర్, కండక్టర్, గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, కాషాయ జెండాను ఊపి బస్సును ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు శ్రీరాములుని ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరాములు మాట్లాడుతూ సమస్యలను విన్నప్పుడు స్పందించటమే తన బాధ్యత అని అన్నారు. సుల్తాన్‌పూర్ గ్రామ ప్రజలు 6 సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న బస్సు లోపాన్ని గుర్తించి, దీనికి పరిష్కారం చూపడం నా కర్తవ్యం అని...ఇది ఒక ప్రారంభం మాత్రమే %–% గ్రామ అభివృద్ధి కోసం ఇంకా చాలా చేయాల్సి ఉంది," అని పేర్కొన్నారు. ఈ బస్సు ప్రారంభం వలన స్థానికులు, విద్యార్థులు, మహిళలు తమ రాకపోకల కోసం ఇకపై ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా సౌకర్యవంతమైన రవాణా పొందగలుగుతారని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఈ కీలక అడుగుకు మార్గం సిద్ధం చేసిన అందెల శ్రీరాములు అని ఆయన చేసిన నిరంతర కృషి, సంబంధిత అధికారులతో అనుసంధానం, ప్రజా అవసరాల పట్ల చూపిన నిబద్ధత ఫలంగా, సుల్తాన్‌పూర్ ప్రజలకు నూతన బస్సు సేవలు



ప్రారంభమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్ ,బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, వరికుప్పల వెంకటేష్, మోతిలాల్ నాయక్, మంగాపతి నాయక్, క్యారగారి అరవింద్, శ్రీను నాయక్, బీజేవైఎం నాయకులు కిరణ్ రాజ్, రఘు నాయక్, చైతన్య మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్- 2025 అంతర్జాతీయ శాంతి ప్రతిభ అవార్డు అందుకున్న కొర్ర కిషన్ నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 19 వార్త మిర్రర్ : ప్రజలు ప్రభుత్వ అధికారులు పనితీరులోనీ ప్రజల స్వంతమైన చట్టపరమైన అంశాలను ప్రజలు ఉపయోగించుకోవాలనిసమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. హైదరాబాదులో గురువారం నాడు హైదరాబాద్ లో నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియం లో గోల్డెన్ ఫ్యూచర్ సేవా ఫౌండేషన్ వారు, మోర్ద్ ఆర్గనైజేషన్ 28 సంవత్సరాల వేడుకలలో భాగంగా ఇంపాక్ట్– 2025 అంతర్జాతీయ శాంతి ప్రతిభ అవార్డు ను సమాచార హక్కు చట్టం రక్షణ సమితి (ఆర్టీఐ–2005) రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్.టి.ఐ సమాచార హక్కు చట్టం పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రజల కోసమే రూపొందించబడిన ఆర్టిఐ పై ప్రజలలో మరింత మేలుకొలుపును పెంపొందించే దిశగా ముందుకు వెళుతున్న క్రమంలో ఇలాంటి అవార్డు ను అందించడం శుభ తరుణమని వారన్నారు. ఈ అవార్డు అందుకోవడంతోపాటు మరింత బాధ్యత పెరిగిందని ప్రజలు ప్రభుత్వం రూపొందించిన చట్టాలను వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరికి చట్టంలో ప్రశ్నించే అధికారం ఉందని వారు కోరారు. రానున్న రోజులలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో అవగాహన



కొరకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయబోతున్నామని ప్రజలు సమాజం పట్ల బాధ్యత కలిగిన యువకులు ముందుకు రావాలని వారు తెలిపారు..

# రాయికల్ పట్టణం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 19 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఒక కోటి రూపాయలతో చిల్డ్రన్ పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ స్తానిక సంస్థలు రాజా గౌడ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి, ఆహ్లాద వాతావరణానికి అత్యధిక ప్రాధాన్యం.. పని ఒత్తిడి తో కూడిన నేటి సమాజం పార్కులు, జిమ్ లు అత్యంత ఆవశ్యకం. రాయికల్ ను మున్సిపల్ గా చేసి,పట్టణ సుందరీకరణ అభివృద్ధికి నిరంతరం కృషి చేయటం జరిగింది. ఆరోగ్యమే మహా భాగ్యం ఆరోగ్యాన్ని మించిన సంపద లేదు. కుటుంబ సమేతం గా పార్కు లో సమయం గడపాలని అన్ని సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నా. అధికారులు ఒక పద్దతి ప్రకారం, పార్కు నిర్మాణం చేపట్టాలి ప్రతి ఒక్క రూపాయి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు చేయటం జరిగింది..రాయికల్ పట్టణం అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా అన్నారు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. రాయికల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒమేగా సుశ్రుత హాస్పిటల్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, ఆపి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని ప్రారంభించి,పరీక్షల సరళిని జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మనోహర్, ఎంపీడీఓ చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర



హనుమండ్లు, మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు, పడిగెల రవీందర్ రెడ్డి, రవీందర్ రావు, కోల శ్రీనివాస్, జోగినిపెల్లి తిరుపతి గౌడ్, సిరిపురం సత్తయ్య, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి గ్రామంలో స్వచ్ఛతా హీ సేవ 2025 పక్షోత్సవాలు



దేవరకొండ సెప్టెంబర్ 19 వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛతా హీ సేవ 2025" కార్యక్రమంలో భాగంగా దేవరకొండ మండలంలోని మైనంపల్లి గ్రామంలో స్వచ్ఛోత్సవ్ – పక్షోత్సవాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఎమ్మెల్యే ప్రజలతో కలిసి శుభ్రతా కార్యక్రమాల్లో పాల్గొని, పరిశుభ్రతను ప్రజా ఉద్యమంగా మలచాలని



పిలుపునిచ్చారు. గ్రామంలోని రహదారులు, ప్రజాస్థలాలు శుభ్రపరచి, ప్లకార్డులు పంపిణీ చేసి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పరిశుభ్రమైన గ్రామాలు తెలంగాణ భవిష్యత్తుకు తొలిమెట్టని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా హీ సేవలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం కోట మైసమ్మ క్రికెట్ టీమ్ జెర్సీ ఆవిష్కరించారు.మైనంపల్లి గ్రామ పంచాయతీ అధికారులు, మండల అధికారులు, ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 19 : జగిత్యాల పట్టణం చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 19.09.2025, భాద్రపద మాసం, శుక్ల పక్షం, శుక్రవారం త్రయోదశి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేశారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి, వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు లత, సంధ్య, గీత, రమాదేవి, భాగ్య, సుజాత, పుష్ప లత, గంగమ్మ, అర్చకులు ప్రణయ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## వైదేహినగర్ నార్త్ కాలనీలో జరుగుతున్న ఓపెన్ జిమ్ పనులను పరిశీలించిన బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి

### కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాంబాబు, సభ్యులు, కాలనీ వాసులతో కలిసి పరిశీలన

ఎల్బీనగర్, 19 సెప్టెంబర్బి ఏన్ రెడ్డి నగర్ డివిజన్ లోని పరిధిలోని 9 కాలనీలలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సహకారంతో 1,55,00,000 రూపాయలతో ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో 9 కాలనీలలో ఈ యొక్క పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యుల మరియు కాలనీ వాసులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైదేహినగర్ నార్త్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు, సెక్రటరీ రాజేందర్ రెడ్డి, సభ్యులు నాగ రాజా, రామ్నాథ్ రెడ్డి,వెంకట్ రెడ్డి ,వేణుగోపాల్, పి డి వి ప్రసాద్, రామిరెడ్డి, చక్రధర్ రెడ్డి, వేణుగోపాల్, కాలనీ వాసులు కె ఎస్ ఆర్ ఆంజనేయులు, నరసింహారావు, నాగభూషణం, రాజేశ్వరరావు, సీతా మెహర్, ఖలీల్, వెంకటరామిరెడ్డి, అయ్యప్ప, కేతిరెడ్డి రాము, రాములు, బాబి, నూరుద్దీన్, అబ్దుల్ రాజాక్, శ్రీహరి, ఈమని కృష్ణ, దుర్గప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మందుల పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 19 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ సుష్మ సూచన మేరకు స్వచ్ఛత ఉత్సవాల్లో భాగంగా శు క్రవారం భూపతిపూర్ గ్రామం లో ప్రజలకు వర్ష కాల సమయంలో అనారోగ్య సమస్యలు మరియు వివిధ రకాల అంటు వ్యాధులు రాకుండా ఉండటానికి ఏఎన్ఎం జలజ ఆధ్వర్యంలో మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ హరికృష్ణ , యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జక్కుల సాగర్, ఆశ వర్కర్లు రాధ, ప్రశాంతి పాల్గొన్నారు.



## బాలాపూర్ స్మశాన వాటికలలో పర్యటించిన మాజీ మేయర్

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 19 : మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బాలాపూర్ స్మశాన వాటికలలో పర్యటించిన మాజీ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి, చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గతంలో కౌన్సిల్ లో జరిగిన తీర్మానాలకు సంబంధించి జరిగిన పనులను ఇంకా జరగవలసిన పనులను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. గ్రామంలోని ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రహరీ గోడ నిర్మాణాన్ని పరిశీలించి గేటును ఏర్పాటు చేయాలని అలాగే చెట్లతో కూడిన పరిసరాలను శుభ్రం చేసి మిగిలిపోయిన సీసీ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర జైహింద్, మార్కెట్ కమిటి డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, డీఈఈ వెంకన్న, ఏఈఈ హరీష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.